కూటమి నేతల 'మహా నిర్వాకం' తో

గాడితప్పిన గోవాడ సుగర్స్

- పండగ పూట కార్మికులను పస్తులుంచిన నేతలు
- అటకెక్కిన ఆధునీకరణ
- కార్మికులు, కర్షకుల బకాయిలు చెల్లింపులపై మహా నిర్లక్ష్యం
- కార్మికులు, కర్షకుల తరఫున మరో పోరాటానికి సిద్ధమంటున్న వైసిపి నాయకులు.....

విశాలాంధ్ర-చోడవరం: రాష్ట్రంలోని సహకార రంగంలో అన్నింట అగ్ర పదాన నిలిచిన ది.చోడవరం కో ఆపరేటివ్ సుగర్స్ (గోవాడ) తెలుగుదేశం, జనసేన నాయకుల నిర్వాకంతో గాడి తప్పిందని మాజీ మంత్రి చోడవరం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. గోవాడ సుగర్స్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ వేతన బకాయిలు చెల్లించలేక కార్మికులు, కర్షకుల కుటుంబాలను పండుగ వస్తులు ఉంచాల్సిన దుస్థితికి చేరుకొందని అన్నారు. ఆధునీకరణ మాట అటకెక్కిందని, మనగడకే ప్రమాదం ఏర్పడేట్లు ఉందన్నారు బకాయిలు చెల్లించలేక వాయిదాలతో హామీలను దాటవేస్తున్నారు అని తెలిపారు. ఫ్యాక్టరీ యాజమాన్య నిర్వాకంతో బెగాస్ నిలువలు లేక రోజులు గంటల తరబడి క్రషింగ్ నిలిచిపోతుంది అన్నారు. అప్పుల ఊపు నుండి బయటపడే ప్రయత్నం చేయకుండా, మరింత దిగజారే పరిస్థితులకు నెత్తి వేయడం దుర్మార్గమన్నారు. అనంతరం అనకాపల్లి పార్లమెంటరీ ఇంచార్జి కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ నాటి మంత్రి అమర్నాథ్ సహకారంతో సుమారు 89 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి బకాయిల చెల్లించామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలు రన్నింగ్ క్యాపిటల్ మంజూరు చేస్తే, ఫ్యాక్టరీ నిర్వహణ మెరుగుపడుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా అధికార ప్రభుత్వం గోవాడ సుగర్స్ గట్టెక్కే ప్రయత్నాలు చేసి కార్మికులు, కర్షకుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. లేదంటే వారి తరఫున మరో పోరాటానికి వైసీపీ సిద్ధమని తెలిపారు.

చీడికాడలో తాగునీటి సమస్య



విశాలాంధ్ర-చీడికాడ మండల కేంద్రంలోని తాగునీటి సమస్య నెలకొందని మాజీ జెడ్పిటిసి గణపతిరాజు సత్యనారాయణరాజు, ఎనిమిదవ వార్డు మెంబర్ నడుపూరు ముత్యాలు అన్నారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ చీడికాడలో జల్ మిషన్ పనులలో ఇంటింటికి పైపు లైన్ వేయడం జరిగిందని అన్నారు ఈ పైపులైన్ లో చాలా చోట్ల లీకేజీ ఏర్పడడం వల్ల ఇంటింటికి వేసిన కుళాయిలు ద్వారా నీరు రావడం లేదన్నారు గ్రామంలో సుమారు 150 గృహాలకు ఇంటింటి కుళాయిలు వెయ్య లేదన్నారు ఈ విషయమే కాంట్రాక్టర్ను అధికారులను అడిగిన పట్టించుకోలేదని ఆరోపించారు జలమిషన్ పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు కావస్తున్నా సంబంధిత కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయలేదన్నారు గ్రామంలో ఎక్కడ పెడితే అక్కడ సిసి రోడ్లు రెండువైపులా ధ్వంసం చేశారన్నారు. దీనివల్ల ప్రజలు రోడ్డు గుండా వెళ్లడానికి నాన అవస్థలు పడుతున్నారన్నారు గ్రామంలో సంక్రాంతి నుండి ఇంటింటి కోళాయి నీరు రాకపోవడం వల్ల ప్రజలు తాగునీరు నాన కోసం ఇబ్బంది పడుతున్నారని అన్నారు సంబంధిత కాంటాక్ట్ అధికారులు స్పందించి గ్రామంలో లీకేజీలు అరికట్టి త్రాగునీటి సమస్య పరిష్కరించాలని వారి విజ్ఞప్తి చేసారు

బంగారమ్మపాలెం లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-యస్.రాయవరం: బంగారమ్మ పాలెం గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు వల్లభేశ్వర స్వామి పండుగ సందర్భంగా గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు రావడం జరిగింది మంగళవారం ఉదయం ఈ పోటీలను స్థానిక ఎస్సై ఏ. విభూషణరావు ప్రారంభించారు. వివిధ జట్టుల మధ్య జరిగిన కబడ్డీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, కారే కృష్ణ, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మశ్రీ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాలాంధ్ర-సబ్బవరం: వై.సి.పి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త గా కరణం ధర్మశ్రీ ఎన్నికయిన సందర్భంగా మంగళవారం పెందుర్తి మాజీ శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ధర్మశ్రీ ని మర్యాద పూర్వకంగా కలసి పూలమాలతో సత్కరించారు. అదీప్ రాజ్ తో పాటు రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, బి.సి సెల్ అధ్యక్షులు కోటన రాము, అంతకపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, పరవాడ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెందుర్తి మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, పెందుర్తి మండలం వైస్ ఎంపిపి చిరికి దేముడు,గొల్లలపాలెం సర్పంచ మెపాడ అప్పారావు, వాలిమేరక సర్పంచ్, మంటి మహేష్,దాసరి సత్తిబాబు, రాపెటి మాదవరావు, చొప్పనాగరాజు, బోర్రయ్య, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, సుందరవు అప్పారావు, జోబుదాసు (చిన్ని),పైడిరెడ్డి,మద్ది శ్రీను,వేపాడ శ్రీను, రఘు, రాంబాబు పలువురు నాయకులు పాల్గొన్నారు .

ఘనంగా చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలు

-మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న చిక్కాల రామారావు

-నియోజకవర్గం నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న చిక్కాల రామారావు

వేడుకలు జరుపుకుంటున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్, వైసీపీ పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగ్రామమైన మండలంలోని పెంటకోట గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు సమక్షంలో చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కంబాల జోగులు, కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్సీలు డివి సూర్యనారాయణరాజు, లక్ష్మీ శివకుమారి, పలువురు నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. నియోజకరవర్గంలోని పలు గ్రామాల నుండి తరలివచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల వారీగా చిక్కాల రామారావును గజమాలలు, శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పాయకరావుపేటలో జాతీయ రహదారి వైజంక్షన్ వద్ద చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, ధనిశెట్టి సత్యమహేష్ తదితరులు కేక్ కట్ చేసి చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

ఒక్కో కార్యకర్త ఒక్కో ఛానల్, ఒక్కో పత్రికలా సమాధానం చెప్పాలి

మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కొన్ని మీడియా సంస్థలు చంద్రబాబునాయుడును అన్ని విధాలా మోస్తున్నారని, ఒక్కో వైసీపీ కార్యకర్త ఒక్కో ఛానల్, ఒక్కో పత్రికలా తయారై కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం దోపిడి ప్రభుత్వంలా మారిందన్నారు. ఇసుక, గ్రావెల్, మద్యం మాఫియాలు పెరిగిపోయా యన్నారు. గడచిన ఎన్నికలు ఏ సర్వేకు అంచనాలకు దొరకని ఫలితాలు ఇచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 7నెలల్లో ప్రజలను కష్టాల తుంగలోకి తొక్కారన్నారు. అమరావతి అభివృద్ధే తప్ప సూపర్ సిక్స్ ఎక్కడా అమలు జరగడం లేదన్నారు. చిక్కాల రామారావు క్రమశిక్షణ గల నాయకుడన్నారు. నిస్వార్థంగా పార్టీకి వెన్ను, దన్నుగా నిలిచారని తెలిపారు.

రాష్ట్ర సంపదను దోచుకుంటున్న కూటమి ప్రభుత్వం

మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

రాష్ట్రంలో సంపద సృష్టిస్తానని చెప్పుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టి జరగడం లేదు సరికదా, కూటమి పార్టీకి చెందిన నాయకులు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. 3లక్షల ఓట్లు మెజార్టీతో గెలిచిన ఎంపి, కూటమి పార్టీల నాయకులు ఎక్కడిపడితే అక్కడ టోల్‌గేట్లు పెట్టి దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సంపద సృష్టి జరగటం లేదుకాని, ఉన్న సంపద కూటమి పార్టీల నాయకులు దోచుకోవడానికి ఉపయోగపడుతుందని విమర్శించారు. చిక్కాల రామారావు సార్థంలేని రాజకీయాలు చేసి, నిశ్వార్థ రాజకీయ నాయకుడిగా ఎదిగారన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీలు డివి సూర్యనారాయణరాజు, లక్ష్మీశివకుమారి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, పుట్టినరోజు జరుపుకున్న చిక్కాల రామారావు తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో నాయకులు ధనిశెట్టి బాబూరావు, దగ్గుపల్లి సాయిబాబా, శీరం నరసింహామూర్తి, జగతా శ్రీను, ధనిశెట్టి సత్యమహేష్, కొంతం నరేష్, కోదా కోటేశ్వరరావు, పడాల సోమన్నదొర, పన్నీరు పాపారావు, నీలాపు బాలకృష్ణారెడ్డి, మేడిశెట్టి రామగోవిందు, గెడ్డమూరి శ్రీనివాసరావు, పాలవర్తి సతీష్, యజ్జల సత్యనారాయణ, పల్లెల వెంకట్, నీలాపు మహేష్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆర్టీసీ ఎండికు వినతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి, ఏపీపీటీడీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమలరావు డిపో సందర్శించిన సందర్భంగా ఆర్టీసీ ఔట్సోర్సింగ్ అసోసియేషన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి అశోక్ మాట్లాడుతూ గతంలో జరిగిన హామీను గుర్తు చేస్తూ ,ఆర్టీసీలో పనిచేస్తున్న 7,800 మంది ఔట్సోర్సింగ్ కార్మికులను కాంట్రాక్టు విధానం పనిచేస్తున్న, థర్డ్ పార్టీ విధానం వలన తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. థర్డ్ పార్టీ విధానం రద్దు చేసి ఆర్టీసీ సంస్థ ద్వారా నేరుగా జీతాలు అదే విధంగా చూడాలని లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆప్కాస్ కార్పొరేషన్ నందు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కలుపుతూ ఉద్యోగ భద్రత, సమనపనికి సమాన వేతనం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈమేరకు వినతి పత్రం అందజేసారు. దీనిపై ఎండి స్పందిస్తూ మీ సమస్యను పరిశీలిస్తున్నామని, త్వరతిగతిన మీ సమస్యను పరిష్కరించి తీరుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, వెంకటేష్, బాలు, నర్సిఅమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవంతి రీసెర్చ్ విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలంటూ ర్యాలీ!

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో బసవ పాలెం అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీ విద్యార్థులు ప్లాస్టిక్ సంచులు వాడకంపై కలిగే నష్టాలపై ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ కే సాయికుమార్ ఆధ్వర్యంలో సాగర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి అనంతరం భీమిలీలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గోవింద్ రావు మాట్లాడుతూ ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు రీసైకిల్ కాకుండా ఉంటే ఎన్నో వందల వేళ్ల వరకు అవి నాశనం కాకుండా ఈ భూమిపై ఉంటాయని, వీటి వల్ల పర్యావరనానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లో వాడే ముడి సరుకుల్లో, క్యాన్సర్ కారకాలు ఉన్నాయని పరిశోధకులు వెల్లడించాన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల అనారోగ్యం, ప్రాణాపాయం అని తెలిసినా ప్రాస్టిక్ వాడకం తగ్గటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇంకా నుంచైనా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోవాలని అభ్యర్థించారు. ప్లాస్టిక్ కవర్లు స్థానంలో గుడ్డ సంచులు వాడాలని సూచించారు. అవంతి కళాశాల ప్రతినిధి మొత్తం శెట్టి మహేష్, కళాశాల పరిపాలన అధికారి జి అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కే భాస్కర రావు,వివిధ విభాగాల అధిపతులు భోదనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల (విజయనగరం): ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మంగళవారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను, సిసి కెమేరాలను పరిశీలించారు. సిసి కెమేరా ఫీడ్ ను ప్రతీ 15 రోజులకోసారి భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహసీల్దార్ సుదర్శన్, ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్

పశువైద్యాధికారి గాయత్రి

విశాలాంధ్ర -లక్కవరపుకోట: జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో పశు వైద్యశాల ఆవరణలో పెంపుడు కుక్కల యజమానులకు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు (జునోటిక్ వ్యాధులు) రాకుండా పాటించవలసిన జాగ్రత్తలను, కుక్కలను పెంచడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళుకువలు గురించి అవగాహన కల్పించడం అయినదని పశువైద్యాధికారి కోరాడ డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా డి వార్మింగ్, వ్యాక్సినేషన్ చేయించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో కుక్కల యజమానులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రశంస

విశాలాంధ్ర-గుర్ల: ఇటీవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్ల పాఠశాల భౌతికశాస్త్ర (ఫిజిక్స్) సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ. సి.హెచ్ ఉమామహేశ్వరరావు గారు సదరన్ ఇండియా సైన్స్ ఫేర్ 2025 లో భాగంగా ఉపాధ్యాయ విభాగంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలు దాటి పుదుచ్చేరిలో జరిగిన (జనవరి 21-25) జాతీయ స్థాయిలో డిజిటల్ మైక్రోస్కోప్ ఆవిష్కరణకు తృతీయ బహుమతి మరియు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సాధించడంతో పాఠశాల సిబ్బంది మరియు మండల విద్యాశాఖాధికారులు హర్షం వ్యక్తం చేస్తూ పిల్లల కరతాళ ధ్వనుల మధ్య ఆయనను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎస్ భాను ప్రకాష్, శ్రీనివాసరావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో పీఎం ఇంటర్న్‌షిప్ నమోదు ప్రక్రియ



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: నగరంలోని అన్ని సచివాలయాల పరిధి లో పీఎం ఇంటర్న్‌షిప్ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో కార్యదర్శులు ఆయా సచివాలయాల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి పీఎం ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో వివరాలను నమోదు చేస్తున్నారు. పదో తరగతి నుండి డిగ్రీ పూర్తి చేసిన వారి వివరాలను వారి ఆధార్ కార్డు, రైస్ కార్డు, విద్యార్హతల సర్టిఫికెట్లను నమోదు చేస్తున్నారు. 21 నుండి 24 సంవత్సరాలు వయస్సు గల వారి పేర్లు నమోదు చేసుకుని పిఎం ఎంటన్ షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. అలాగే ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు 20 మందికి తగ్గకుండా వివరాలు సేకరించే విధంగా కృషి చేయాలన్నారు. దీంతో యుద్ధ ప్రాతిపదికన కార్యదర్శులు పీఎం ఇంటర్న్‌షిప్ నమోదు ప్రక్రియలో నిమగ్నమయ్యారు.

మధ్యవర్తిత్వం ద్వారా సమయం ఆదా ...

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణచక్రవర్తి

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్ : మధ్యవర్తిత్వం ద్వారా చాలా కేసుల పరిష్కారంలో సమయాన్ని ఆదా చేయవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి అన్నారు. 40 గంటల మీడియేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా రెండవరోజు శిక్షణలో ఉన్న న్యాయవాదులను ఉద్దేశించి జిల్లా న్యాయమూర్తి ప్రసంగించారు. మధ్యవర్తిత్వంలోని మెలకువలను నేర్చుకోవడం ద్వారా కేసులను చాలా సులభంగా పరిష్కరించవచ్చునని అన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాము ఇందుకు ఉపయోగపడుతుందని, వ్యాజ్యాలను మానవతా దృక్పథంతో పరిశీలించి, ఉభయ పార్టీల ద్వారానే పరిష్కారం రాబట్టాలని న్యాయవాదులకు సూచించారు. ఈ మధ్యవర్తిత్వము వల్ల ఉభయ పార్టీలకు సమయంతోబాటు, డబ్బు వృధాకాకుండా ఉంటుందని అదేవిధంగా కోర్టులో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులకు పరిష్కారం చూపవచ్చునని సూచించారు. వ్యాజ్యాల పరిష్కారానికి రాజీ కూడా ఒక మార్గమేనని ఆయన చెప్పారు. శిక్షణ పొందుతున్న ఉమ్మడి జిల్లాల న్యాయవాదులను, శిక్షణ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శిక్షణను అందిస్తున్న మాస్టర్ ట్రైనీస్ తో మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి టివి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం కుమ్మరివీధి సచివాలయంను మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి సందర్శించారు . సచివాలయం ఇన్చార్జి త్రినాథ్, సింహాచలం ను ఇంటి పన్ను మరియు కొళాయి పన్నులు ప్రతి అసెస్మెంట్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలు సకాలంలో మున్సిపల్ కి చెల్లించవలసిన పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమిషనర్ తో పాటు ఆర్ ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సింగరాయి సచివాలయంలో ఆధార్ సేవలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సింగరాయి గ్రామ సచివాలయంలో గ్రామ,వార్డు సచివాలయాల శాఖ ఆదేశాల మేరకు మంగళవారం ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధార్ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు ప్రారంభించగా డేటా ఆపరేటర్ నాగ శేషు సచివాలయ పరిధిలోని సింగరాయి, అరిగిపాలెం,జగ్గయ్యపేట గ్రామాలలోని 23మంది చిన్నారులకు, యువకులకు, నూతన ఆధార్, ఫోన్ నెంబర్ మార్పిడి,ఆధార్ లో ఉన్న పేరులో తప్పులను తదితర సేవలను అందించారు. ఈ కార్య క్రమంలో గ్రామ టిడిపి నాయకులు నిరుజోగి అమ్మ తల్లి నాయుడు,గ్రామ పెద్దలు, పంచాయితీ కార్యదర్శి సత్యవతి,డిజిటల్ అసిస్టెంట్ నవీన్,అగ్రికల్చర్ అసిస్టెంట్ కోమలి, మహిళా పోలీస్ సుజాత,ఆరోగ్య కార్యకర్త వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

రేపు సమాచారహక్కుచట్టంపై అవగాహనాసదస్సు

విశాలాంధ్ర-జామి: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 30న ఉదయం 10.30 గంటలకు సమాచార హక్కు చట్టం-2005పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో నీలం అప్పలనాయుడు తెలిపారు. సమాచార హక్కు చట్టంపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు అలాగే చట్టం యొక్క ప్రయోజనాలను తెలియజేసేందుకు ఈసదస్సును నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర సమాచార కమీషనర్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈసమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల పెద్దలు, సమాచార హక్కు చట్టం కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

విశాలాంధ్ర వార్తకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు

విశాలాంధ్ర

ఈ రోడ్డులో వెళ్లాలంటే కంపు కొడుతుంది సారూ..
సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-రాజాం: విశాలాంధ్ర దినపత్రికలో ఈ రోడ్డులో వెళ్లాలంటే కంపు కొడుతుంది సారు.. సమస్య పరిష్కరించండి..... అనే సమస్యను విశాలాంధ్ర దినపత్రిక గత రెండు రోజుల క్రితం ప్రచురించిన కథనానికి రాజాం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు మంగళవారం ఉద యం వెళ్లి పరిశీలించి వెంటనే సానిటరీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ హరిప్రసాద్ కు చీపురుపల్లి రోడ్డులో మసీదు నుండి షిరిడి సాయిబాబా టెంపుల్ మధ్యలో ఉన్న రోడ్డు పక్కనే ఉన్న ఖాళీ ప్రాంతంలో ఉన్న చెత్తాచెదారాలను వెంటనే పరిశుభ్రం చేయించి అక్కడ చెత్త ఎవరూ వేయకుండా బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్ సానిటరీ సిబ్బందితో వెంటనే పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ హరిప్రసాద్ సూపర్వైజర్లు జయరాజ్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

Eariler my name is **ALAJANGI LAVANYA** at D/o A. Gowriswara Rao Residing at Narayanapuram (Village/Post) Balijipela (Mandal) Manyam (Dist) affter marriage my name is the **ROUTHU LAVANYA** W/o R. Chakradhar Residing at Sri Srinivasa Hights, Srinivasa Nagar, Vizianagaram - 535002

Therefore in fecture any financid Banking Correspondenec is the Name of **ROUTHU LAVANYA**

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఈవోపీఆర్డి సిహెచ్ సుగుణాకర్ రావు అధ్యక్షతన జరిగిన మండల పంచాయతీ కార్యదర్శుల మండల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికల్లో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా మంత్రి రమణ. ఉపాధ్యక్షులుగా కర్రీ పార్థు నాయుడు. కార్యదర్శిగా రోజీ లీన. జాయింట్ సెక్రెటరీగా బెహరా రమ్య. కోశాధికారిగా గంగుల తాతారావు ఎన్నికై నారని గజపతినగరం ఎంపీడీవో బి కళ్యాణి తెలిపారు ఈ సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సన్యాసేశ్వర స్వామి దేవస్థానంలో కనిపించని పారిశుధ్యం..

- భక్తుల అవసరాలు పట్టించుకోలేని దేవాలయ ధర్మాదాయశాఖ అధికారులు...
- భక్తులు ఇచ్చిన ముడుపులు ఎటుపోతున్నాయో...

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామపంచాయతీ సన్నానయ్య పాలెం గ్రామంలో ఉన్నటువంటి సన్యాసేశ్వర స్వామి దేవస్థానం కనీస సదుపాయాలకు నోచుకోకుండా ఉన్నటువంటి పరిస్థితి ఏర్పడింది పెరుకే ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ దేవాదాయ సంస్థ ఆధీనంలో ఉన్నటువంటి దేవాలయం అయినప్పటికీ దేవాలయంలో ఎటుచూసిన అపరిశుభ్ర వాతావరణం తలెత్తుతుంది. అదేవిధంగా దేవాలయంలో ఉన్నటువంటి ప్రసిద్ధ కోనేరు అంతట నాచుపట్టి చెత్త చెదారంతో దర్శనమిస్తుంది. ప్రతి సోమవారం భక్తుల తాకిడి అధికంగా ఉంటూ కేశఖండనం చేయించుకున్నటువంటి భక్తులు ఆ కోనేటిలో స్నానం చేయవలసినటువంటి పరిస్థితి నెలకొన్నది భక్తులు తాకిడి అధికంగా ఉన్నప్పటికీ దేవాదాయంలో స్నానం చేసే గదులు గాని మూత్రవిసర్జన మలవిసర్జన చేయుటకు కనీస బాత్రూం సదుపాయం కూడా లేనటువంటి పరిస్థితి దుస్థితి ఏర్పడుతుంది మరియు దేవాలయ పరిసరాలన్నీ చెత్త చెదారంతో అపరిశుభ్ర వాతావరణంలో కేశఖండనశాల కూడా చెత్తాచెదారంతో నిండిపోయాయి. మరియు స్త్రీలు స్నానం చేయుటకు మరియు బట్టలు మార్చుటకు కావలసిన గదులు కూడా కనిపించడం లేదు. దేవాలయంలోని ఉన్నటువంటి వ్యాపార స్టాల్స్ దేవాలయం బయట కాకుండా స్వామివారి గర్భాలయానికి ఎదురుగా ఉండడం గమనించదగిన విషయం. ప్రతి ఒక్క భక్తుడు దేవాలయానికి మనశ్శాంతి కొరకై విచ్చేసిన సమయంలో పరిసరాలు అంతా దుర్గంధం వెదజల్లుతూ ఉండడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు దేవాలయంలో గాని దేవాలయ పరిసరాల్లో గాని భక్తులకు త్రాగునీటిని అందించడంలో దేవాలయ ధర్మాదాయశాఖ అధికారులు విఫలం చెందారని చెప్పుకోవచ్చు ఇప్పటికైనా తగిన జిల్లా మరియు రాష్ట్ర స్థాయి దేవాలయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించి ఆలయ అభివృద్ధి చర్యలు తీసుకుంటారని భక్తులు కోరుకుంటున్నారు.

గిరిజన గ్రామం లో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హేండ్ ఇన్ హేండ్ సోసైటి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం సియోను వలస గిరిజన గ్రామంలో నివసిస్తున్న 15 గిరిజన కుటుంబాలు గత 12 సంవత్సరాలుగా విద్యుత్తు సౌకర్యం లేక పిల్లలతో చాలా ఇబ్బంది పడుతున్నారు. సమస్య తెలుసు కొని హేండ్ ఇన్ హేండ్ సోసైటి సంస్థ కోఆర్డినేటర్ జయ బాబు గిరిజన గ్రామంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి 15 లైటులు ఏర్పాటుచేయడం తో గిరిజన కుటుంబాలు ఆనందం వ్యక్తం చేసారు. గిరిజన గ్రామం లో వెలుగులు నింపిన హేండ్ ఇన్ హేండ్ సోసైటి సంస్థ కోఆర్డినేటర్ జయ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

వెలగవలస, లోచర్ల లలో పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మంగళవారం వెలగవలస, లోచర్ల గ్రామాలలో డాక్టర్ జె.నరేంద్ర కుమార్, డాక్టర్ ఈ. అరుణ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 455 సాధారణ చికిత్సలు, 63 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలు 10 పశువులకు కృత్రిమ గర్భధారణ, 48 పశువులకు చూడి తనిఖీలు పెద్ద పశువులకు మరియు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది . కోళ్లకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 223 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరింది. కార్యక్రమంలో సర్పంచ్ లు చేపేన పాల్గుణ రావు, గర్భాపు దాలమ్మ, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ నాయకులు మర్రాపు జగన్నాథం నాయుడు, మర్రాపు యుగంధర్, రెడ్డి శంకర్ తదితరులు గ్రామ పెద్దలు రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర బిసి సంఘం లీగల్ కన్వీనర్ గా న్యాయవాది తుమరాడ గంగాధర్

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర స్థాయి బిసి సంఘ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మారేష్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ, హెూటల్ ఐలాపురం వేదికగా జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపి, ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా బొబ్బిలికి చెందిన న్యాయవాది తుమరాడ గంగాధర్ ను ఉత్తరాంధ్ర బిసి సంఘం లీగల్ కన్వినర్ గా నియామక పత్రాన్ని అందచేశారు. బిసి సమస్యల పట్ల న్యాయ పోరాటం చేయాలని ఉత్తరాంధ్ర పరిధిలో బిసిల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని, తమ దృష్టికి తీసుకురావాలని కృష్ణయ్య తెలిపినట్లుగా అలానే ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ కు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన భాధ్యతలు పూర్తి స్థాయిలో కృషి చేసి న్యాయం చేస్తామని తెలిపారు.

గుండెపోటుతో అలమండ సచివాలయ కార్యదర్శి మృతి

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ సచివాల యం-2 కార్యదర్శిగా పనిచేస్తున్న పిఆర్డివి. సురేంద్రకుమార్(51) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. గత సచివాలయాల నియామకాలలో గ్రేడ్-5 కార్యదర్శిగా ఆయన జామి మండలానికి వచ్చారు. ఆయన స్వస్థలం మచిలీపట్నం, ఆయనకు భార్య విజయలక్ష్మి, పిల్లలు శివాంస్, శ్రియాన్స్ ఉన్నారు. ఎంతో మంచి వ్యక్తిగా, ఉద్యోగిగా అందరి మన్ననలు పొందిన సురేంద్ర మృతిని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు తట్టుకోలేకపోతున్నారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు.

ఆతవ రోడ్డు నిర్మాణానికై 2వ రోజు కొనసాగిన ధర్నా

ధర్నాకుమద్దతు తెలిపిన వైసిపి, సిపిఎం, ప్రజా సంఘాలు



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆతవ రహదారి నిర్మించాలని రెండవ రోజు మంగళవారం గ్రామస్తులు ధర్నా చేపట్టారు. సోంపురం ఆనందపురం ఆర్ అండ్ బి రహ దారికి ఆనుకొని ఆతవ జంక్షన్లో గ్రామస్తులు చేపట్టిన ఈ ధర్నాకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథంతో పాటు పార్టీ నాయకులు, సిపిఎం జిల్లా నాయకులు చల్లా జగన్, మండల మాల మహానాడు అధ్యక్షుడు దేభార్క్ కిరణ్, పలు ప్రజా సంఘాల నాయకులు గొల్ల ఈశ్వర రావు తదితరులు తమ మద్దతు ప్రకటించి రోడ్డు నిర్మాణం చేపట్టే వరకు ధర్నా విరమించేది లేదని హెచ్చరించారు. అలాగే బహుజన ఉద్యమకారుడు గ్రామానికి చెందిన ఆతవ ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొని నినాదాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు ఆతవ రహదారిని పట్టించుకోకపోవడమే కాకుండా రహదారి కోసం ధర్నా చేపట్టిన ఎటువంటి చలనం లేకపోవడం విచారకరమన్నారు.గ్రామం నుండి ఎటువైపు వెళ్ళాలన్నా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడడం కనిపించలేదా అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అధికారంలోకి రాగానే మర్చిపోతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆతవ రోడ్డు పనులు తక్షణమే చేపట్టే వరకు ధర్నా విరమించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వారపూడి గంగు నాయుడు,గ్రామ సర్పంచ్ గొంప వేమన రాము,దళిత నాయకులు కెర్రి దేముడు, మాజీ సర్పంచ్ బోని నాగరాజు, దప్పు అప్పలరాజు, చప్ప నూకరాజు గ్రామం మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్న మంత్రి లోకేష్

కిలారి అప్పలరాజు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విద్యాశాఖ మంత్రి నారా లోకే అన్నారని మండలంలోని కెత్తన్నపేట గ్రామానికి చెందిన కిలారి అప్పలరాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నం పర్యటన సందర్భంగా కలసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యారంగా అభివృద్ధికి విశేష సేవలను అందిస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కోరుతూ రాష్ట్ర అధ్యాపకుల అసోసియేషన్ నాయకుడుగా తన కొనసాగుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్ కోట నియోజకవర్గం విచ్చేసినప్పుడు గత సంవత్సరం ఏప్రిల్ 22న సిరికి రిసార్ట్స్లో ముఖ్యమంత్రిని అతిథి అధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం పే స్కేల్ వర్తించేలా కృషి చేయాలని, పని గంటల ఆధారంగా కాకుండా వేతనాన్ని చెల్లించడం వలన చాలా రోజుల్లో వేతనం రాక మా కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నాయని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంగా ఆయన స్పందించి కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాగానే తమ డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి లోకేష్ స్పందించి విద్యాశాఖ అధికారులకు చర్చించి తమ డిమాండ్లకు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ సభ్యులు అధ్యాపకులు పాల్గొన్నారు.

చెఱకు ట్రాక్టర్లతో విద్యార్థులకు ముప్పు?

ఎంపీపీ సురేష్ ముఖర్జీ

విశాలాంధ్ర-వంగర: పరిమితికి మించి అధిక బరువు లతోకూడిన చెఱకు లోడుల ట్రాక్టర్లతో విద్యార్థులు,గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీపీ సురేష్ ముఖర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుకు రోడ్ల మీదుగా అత్యధికంగా ఇష్టాను సారంగా చేరుకులోడు తో ట్రాక్టర్లతో కొన్ని నెలలుగా తిరుగుతుండటం వల్ల స్కూల్లకు రోడ్ల మీదుగా సైకిల్ తో వెళ్తున్న విద్యార్థులు, తదితర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక లోడుతో ఈ చెరకు ట్రాక్టర్ల ఉదయం 10 గంటలు వరకూ ఇక్కడ నుంచి పెరగకుండా సంబంధిత అధికాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మండల పరిధి లో నుంచి అన్ని గ్రామాలలో నుండి చెఱకు పంట ను ట్రాక్టర్లతో సంకిలి.తతలిస్తుండటం,ఇరుకు రోడ్లు కావటం,విద్యార్థులు పాఠశాల లకు వెళ్ళటం ఇబ్బందులకు గురవుతున్నారు .అధికలోడు లతో చెఱకు ట్రాక్టర్ల నడవ కుండా చూడాలని ఎంపీపీ సురేష్ ముఖర్జీ కోరారు. ఉదయం 10 గంటలలోపు మండలంలో గల ఏడు హైస్కూల్, యూపి స్కూలు విద్యార్థులు రోడ్ల మీదుగా సైకిల్ తదితర వాటితో ఆయా పాఠశా లలకు రోడ్ల మీదు గుండా వెళ్తున్నారని, ఆ సమయంలో అత్యధిక లోడుతో చెఱకు ట్రాక్టర్లను వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తీవ్ర ఆందోళన చెందు తున్నారు. అధిక బరువులు తో వెళ్తున్న సమయంలో రాత్రింబవళ్ళు ఈ మండలంలో గల

పలు గ్రామాల నుంచి సంకిలి షుగర్ ఫ్యాక్టరీకీతరిస్తుండటం ముఖ్యంగా విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెఱకు ట్రాక్టర్ల ఇక్కడ గ్రామాలు మీదగా వెళ్ళిన పుడు ఇళ్లకు కూడా తగులు తున్నాయని ఆయన అన్నారు. ఈ ట్రాక్టర్లతో చెఱకు లోడు వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న వాహనదారుడు ఒక పక్కకు పూర్తిగా జరిపి ఉంపక్కకు పూర్తిగా జరిపి ఉంచితే తప్ప ఈ ట్రాక్టర్ వెళ్ళలేని పరిస్తితి జి ని ఉన్నప్పటికీ పట్టించు కొనే నాథుడే కరువయ్యాడన్న విమర్శలున్నాయి.

ఘనంగా లాలా లజపతిరాయ్ జయంతి

విశాలాంధ్ర- శృంగ వరపుకోట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంగళవారం నాడు చరిత్ర శాఖ ఆధ్వర్యంలో లాలా లజపతిరాయ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా లాల లజపతి రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ కొందరు త్యాగాలు చరిత్రలో నిలిచిపోవడం సత్యమని, లాల లజపతి జీవితం స్వతంత్ర ఉద్యమంలో ఒక మైలురాయి, ఆనాటి ప్రజల్లో వారి భావాలను, త్యాగాలను, ప్రభావితం చేశాయి. లాల లజపతిరాయ్ పిలుపుమేరకు ఎందరో ప్రజలు స్వాతంత్ర ఉద్యమంలో చేరారు. లాలా లజపతిరాయ్ మరణిస్తూ నేను చనిపోవచ్చు నా రక్తపు బొట్టు నుండి లక్షలాదిమంది స్వతంత్ర సమరయోధులు ఉద్భవిస్తారని తెలియజేశారు చరిత్ర ఉపన్యాసకులు చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ లాలా లజపతిరాయ్ జీవిత చరిత్రను, సైమన్ కమిషన్ వ్యతిరేకంగా పోరాడిన విధానాన్ని, సైమన్ గో బ్యాక్ నినాదంతో సైమన్ ఎదిరించి పోరాడిన వ్యక్తి లాలా లజపతిరాయ్,అందుకే పంజాబ్ కేసరి అని బిరుదు. ఆ సమయంలోనే పోలీస్ అధికారి స్టాక్ అతను తలపై కొట్టడంతో కొద్దిరోజులకే అనారోగ్యంతో మరణించాడు . అతను మరణంతో భగత్ సింగ్ లాలా లజపతిరాయ్ అని కొట్టిన బ్రిటిష్ అధికారి స్టాక్ చంపుతానని ప్రమాణం చేశాడు అని విద్యార్థులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ పి భాస్కర్, చరిత్ర ఉపన్యాసకులు చల్లా శ్రీనివాసరావు, పొలిటిక్స్ లెక్చరర్ రామకృష్ణ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-రాజాం : శ్రీ సద్గురు త్యాగరాజస్వామి ద్వితీయ ఆరాధన ఉత్సవాలు రాజాంలో మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన వేడుకలకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం తదితర జిల్లాలకు చెందిన పలువురు నాయీ బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్థానిక నవదుర్గ ఆలయం నుండి త్యాగరాజస్వామి చిత్రపటం ఊరేగింపు ఘనంగా జరిగాయి. కళ్యాణ మండపం వద్ద నాదోపాసక వాయులీన విద్వాన్ సుసరావు లక్ష్మీగణపతి ఆధ్వర్యంలో పంచరత్న సేవ వేడుకగా జరిగింది. అనంతరం నాధస్వర కచేరి శేక్సాపాన్ కచేరీ లతో కచేరీల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాలకు చెందిన వాయిద్యకారులు కదురమ్యంగా కచేరీలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిధిగా రాజాం రెడ్ క్రాస్ ఛైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, త్యాగరాజ ఆరాధనోత్సవాల నిర్వహణతో రాజాం కు ఓ గుర్తింపు వచ్చినట్లయిందన్నారు. ఉత్తరాంధ్రలో నిష్ణాతులైన వాయిద్యకారులు ఉన్నారని, కళను మరింతగా ఉన్నతి చెందించేందుకు వారంతా కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సూర్యనారాయణ, కమిటీ సభ్యులు, రాజాం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు సానాయిల తవిటయ్య, సుందరపల్లి రాజేష్, ఎం అప్పలసూరి, తాతపూడి సూర్యనారాయణ, గణేష్, పసుపురెడ్డి వెంకటరమణ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, కొండేటి దుర్గారావు సెక్రటరీ, భక్తులు పాల్గొన్నారు. కంచరాం కు చెందిన సానాయిల తవిటయ్య అందరికీ భోజన సదుపాయాలు కల్పించారు. సౌండ్ సిస్టమ్ ను డోలపేట కు చెందిన కె. వెంకన్న, శాలువాలు పంపిణీ ని రాజాం కు చెందిన టి. సూర్యనారాయణ (అన్నారావు) చేపట్టారు. కార్యక్రమాలు స్పెషల్ నాదస్వర కచేరీతో ముగిసాయి.

కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణం

విశాలాంధ్ర-గజపతినగరం: కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణానికి జిల్లాలో గల గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మండలంలోని ఒక మద్యం దుకాణం కేటాయించడం జరిగిందని గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ సిఐ జే జనార్ధన్ రావు విలేకరులకు మంగళవారం తెలిపారు. అలాగే మద్యం షాపు దక్కించు కోవాలని ఆసక్తి గలవారు జిల్లాలో యాత కులస్తులు ఆన్లైన్ విధానంలో కానీ. హైబ్రిడ్ విధానంలో కానీ. ఆఫ్లైన్ విధానంలో కానీ గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు రుసుము 2 లక్షల రూపాయలు చలానా రూపంలో ప్రభుత్వానికి జమ చేయాలని మరియు వారి కుల మరియు స్వస్థల ధ్రువీకరణ పత్రములు సమర్పించాలని అన్నారు.

సదరు దరఖాస్తులు గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ లో వచ్చేనెల 5వ తేదీ వరకు సేకరించబడునని ఏడవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారి సమక్షంలో లాటరీ పద్ధతిలో గెలుపొందిన వారి యాతకులస్తులకు కేటాయించడం జరుగుతుందని సదరు మద్యం షాపు కేటాయింపు విధానం మరియు లైసెన్స్ ఫీజు వివరాలు జిల్లా ప్రొహిబిషన్. ఎక్సైజ్ అధికారి విజయనగరం వారు గజిట్ నెంబర్.4/2025 తేదీ 25/12025 ప్రకారం ప్రచురించడం జరిగింది ఆసక్తిగలవారు గజపతినగరం ఎక్సైజ్ కు సంప్రదించగలరు అని అన్నారు.

.శ్రీ మజ్జిగౌరీ అమ్మవారి 46 వ యాత్ర మహోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-రాజాం: అంతకాపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మజ్జిగౌరీ అమ్మవారి 46వ వార్షికోత్సవం ఫిబ్రవరి నెల తేదీ 07-02-2025 శుక్రవారం నుండి తేదీ 09-02-2025 ఆదివారం వరకు జరుపబడును. ఈ మూడు రోజుల్లో భక్తులు యావన్మంది అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదము స్వీకరించి తరించవలెనని, తేదీ 07-02-2025 శుక్రవారం రాత్రి 9 గంటలకు నుండి శ్రీ గణేశ్వరా బుర్రకథ దళం నరసన్నపేట వారిచే శ్రీ సీతారామ కళ్యాణ అను బుర్రకథ ప్రదర్శింపబడును. తేదీ 08-02-2025 శనివారం రాత్రి 10 గంటలకు శ్రీ మజ్జి గౌరీ కళానికేతన్ సమర్పణలో రాష్ట్ర కళాకారులు కాంబినేషన్లో సత్యహరిచంద్ర అనే పౌరాణిక నాటకం కడు రమ్యముగా ప్రదర్శింపబడును. తేదీ 09-02-2025న ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి మహాఅన్న సమారాధన, మధ్యాహ్నం మూడు గంటలకు డప్పులు, మేళతాళాలతో శ్రీకాకుళం శ్రీ మజ్జి గౌరీ కోలాటం గ్రూప్ వాడిచే శ్రీ మజ్జి గౌరీ అమ్మవారి కి తిరు వీధి మహోత్సవం, రాత్రి 9 గంటలకు విచిత్రమైన భారీ మందు గుండు, అదే రోజు రాత్రి 10 గంటలకు తారక్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ పట్టణాలకు చెందిన కళాకారులుచే దుమ్ములేపే 'ఢీ' డాన్స్ షో నిర్వహించబడునని శ్రీమజ్జి గౌరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి సేవ సంఘం, గ్రామ పెద్దలు తెలియజేశారు.

తుపాను కారణంగా నష్టపోయిన వరి, మొక్కజొన్న పంటలకు పరిహారం అందలేదు

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత రెండు నెలలు క్రితం వచ్చిన తుఫాన్ కు వరి, మొక్క జొన్న పంట వేల ఎకరాల్లో పూర్తిగా నష్టం జరిగింది. రైతులకు ఎటువంటి నష్టం పరిహారం అందించలేదు. కొన్ని ఎకరాలకు మాత్రమే నష్ట పరిహారం వచ్చిందని అధికారులు చెప్పడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం లోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేశారు.పలు శాఖలు అధికారులు తమ శాఖలు ప్రగతి నివేదికలను సభకు చదివి వినిపించారు. ప్రభుత్వం ఇంకా మిగిలి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి విధంగా చూడాలని గ్రామ సర్పంచులు వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మంజూరైన గోకులాలను సర్పంచులకు తెలియజేసే విధంగా చూడాలని ఏపీవో కామేశ్వరరావుకు సర్పంచులకు సూచించారు. గ్రామ సభలో తీర్మానం చేసిన గోకులాలకు అనర్హులుకు మంజూరు చేసి విడ్డూరంగా ఉందని పలువురు సర్పంచులు మాపోయారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు అధికారులు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులుకు, ఇతర ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇస్తూ ప్రోటోకాల్ పాటించాలని సూచించారు కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటిసి అప్పలనాయుడు,వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, వైకాపా నాయకులు అంబళ్ల చిన్నారావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తాసిల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న మిత్తిరెడ్డి మధుసూదన్ రావు

విశాలాంధ్ర-రాజాం: రాజాం పుర పాలక సంఘ పరిధి 6వ వార్డు సారధిలో సుమారు 40 లక్షల నిధులతో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ ఏ.ఈ వెంకట రామ్ రాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సివిల్ కాంట్రాక్టర్ సూర్యనారాయణతో కలిసి జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన నీటి సంఘం సభ్యులు మిత్తిరెడ్డి మధుసూదన్ రావు, తదనంతరం మధుసూదన్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ప్రతిపాదనలకే పరిమితమైన ప్రధాన కాలువ పనులను మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు కోండ్రు మురళీమోహన్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కాల్వ నిర్మాణ పనులను పూర్తి జరిగిందన్నారు.

ఐసిడిఎస్ ను క్రమబద్ధీకరించి గ్రాడ్యుటి అమలు చేయాలి

విశాలాంధ్ర-గజపతినగరం : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపుమేరకు ఐసిడిఎస్ ను క్రమబద్ధీకరణ గ్రాడ్యుటి కనీస వేతనం 26 వేలుకు అమలు తదితర సమస్యలపై మండలంలోని మరుపల్లి సెక్టార్ మీటింగ్ సందర్భంగా వ్యక్తిగత దరఖాస్తులు రాసి పోస్టల్ ద్వారా రాష్ట్రపతికి పంపిస్తామని మంగళవారం యూనియన్ సెక్టార్ లీడర్లు డి సౌజన్య సూర్య కుమారి నారాయణమ్మ త్రివేణి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాల నే లక్ష్యంతో ఐసిడిఎస్ ఏర్పాటు అయిందని 50 సంవత్సరాలు పూర్తయిందని ఈ నేపథ్యంలో ఐ సి డి ఎస్ ను క్రమబద్ధీకరించి బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని దశాబ్దాలుగా సర్వీస్ అందిస్తున్న వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం 26000 అమలతో పాటు సుప్రీం కోర్ట్ గైడెన్స్ ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించే విధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సన్యాసమ్మ. నాగమణి. జ్యోతి. టి సన్యాసమ్మ. అన్నపూర్ణ. అనురాధ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ కు పలువురు సత్కారం

విశాలాంధ్ర-రాజాం : రిపబ్లిక్ డే అవార్డు అందుకున్న రాజాం మున్సిపల్ కమీషనర్ జె. రామప్పలనాయుడు ను రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్, పింకీ చైతన్య కుమార్ దుస్సాలువతో సత్కరించారు. తదనంతరం మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించారు. ఆయన్ను అభినందించారు. భవిష్యత్లో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్, మున్సిపల్ సర్వేర్ మరిపి ఈశ్వర్ సత్యనారాయణ,వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. తనకు జరిగిన సత్కారానికి కమిషనర్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రెవిన్యూ వినతులను త్వరగా పరిష్కరించాలి సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్

విశాలాంధ్ర-విజయనగరం: రెవిన్యూ సదస్సుల్లో, రీ సర్వే గ్రామ సభల్లో నమోదైన వినతులను త్వరగా పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిజిఆర్ఎస్, రెవిన్యూ, రీ సర్వే వినతులు, ఫ్రీ హెరాల్డ్ భూములు , పి.ఓ.ఎల్.ఆర్ తదితర రెవిన్యూ అంశాల పై మండల వారీగా సమీక్షించారు. గత వారం రోజుల్లో రెవిన్యూ వినతుల ప్రోగ్రెస్ మెరుగైందని, రీ సర్వే వినతులు పరిష్కారంలో పురోగతి లేదని అన్నారు. గ్రామ సర్వేయర్లు, వి.ఆర్.ఓ ల సమన్వయం తో వేగంగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. రోజు వారీ లక్ష్యాలను ఏర్పరచుకొని పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, కేఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ మురళి, నియోజకవర్గం ఇంచార్జ్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్.డి ఓ లు, తహశీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర పాల పోటీలు సద్వినియోగం చేసుకోండి

డాక్టర్ జె నరేంద్ర కుమార్

విశాలాంధ్ర-తెర్లాం: ఉత్తరాంధ్ర పాల పోటీలు ఫిబ్రవరి చివర వారంలో విజయనగరం తోటపాలెంలో జరుగుతాయని ఈ అవకాశాన్ని పాల ఉత్పత్తిదారులు వినియోగించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ జె నరేంద్ర కుమార్ తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, మన్యం జిల్లా పాల ఉత్పత్తి రైతులు ఈ పోటీలలో పశు జాతులు సాహివాల్ రోజుకు 6 లీటర్లు, ఒంగోలు రోజుకు ఐదు లీటర్లు, గిరి రోజుకు ఐదు లీటర్లు, రాఠీ రోజుకు 6 లీటర్లు, నాటు ఆవు రోజుకు నాలుగు లీటర్లు, జెర్సీ క్రాస్ రోజుకు పది లీటర్లు, హెచ్ ఎఫ్ క్రాస్ రోజుకు 12 లీటర్లు పాలు ఇచ్చినా రైతులకు ప్రథమ బహుమతులు 50,000, ద్వితీయ బహుమతి 40 వేలు, తృతీయ బహుమతి 25000 తో పశువుల రవాణా, వసతి, దాన నీటి సౌకర్యము మరియు రవాణా సమయంలో భీమా సదుపాయం ఉచితంగా కల్పించ బడుతుందని ఆయన తెలిపారు.

గీత కార్మికులకు మద్యం దుకాణాలు

విశాలాంధ్ర-భోగాపురం : కల్లు గీత కార్మికులకు రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించిన మద్యం దుకాణాలకు సోమవారం ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని భోగాపురం ఎక్సైజ్ సీఐ ఎ. రవికుమార్ తెలిపారు. విజయనగరం జిల్లాకు సంబంధించి 15 మద్యం దుకాణాలుకు దరఖాస్తుల స్వీకరించే ప్రక్రియ మొదలైందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా భోగాపురం స్టేషన్ పరిధిలో భోగాపురం , పూసపాటిరేగ మండలాలకు ఒకొక్కటి చొప్పున రెండు మద్యం దుకాణాలను కల్లు గీత కార్మికుల ఉపకులం అయిన సెగిడి కులస్తులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయదలుచుకున్న వారు దరఖాస్తు తో పాటు రెండు లక్ష రూపాయలు నాన్ రిఫండబుల్ అప్లికేషన్ ఫీజు డిడి, ఆధార్ కార్డు, నాలుగు ఫోటోలు, తాసిల్దార్ చేజారీ చేయబడిన ఇంటిగ్రేటెడ్ క్యాస్ట్ సర్టిఫికేట్ జతపరుస్తూ ఆన్లైన్లో కానీ ఆఫ్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ మద్యం దుకాణాలకు ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 5 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో స్వీకరిస్తామని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 7న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లాటరీ ద్వారా నిర్వహించ బడుతుందన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే భోగాపురం ఎక్సైజ్ స్టేషన్ ను సంప్రదించాలన్నారు .

బొబ్బిలి లో తాగునీరు, మౌలిక సదుపాయాల నిధులు మంజూరుపై

మున్సిపల్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో ఉన్న మంచినీటి సమస్యను గురించి వివరించి, ప్రభుత్వం తరుపున సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రముఖ పట్టణాలలో ఒకటైన బొబ్బిలి పట్టణానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని, అటువంటి పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని. ప్రస్తుత పట్టణ జనాభా సుమారు 65 వేల వరకు ఉన్నదని, రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో మౌళిక సదుపాయాల అభివృద్ధి అవసరమని తెలిపారు.బొబ్బిలి పట్టణ నీటికొరతను తీర్చేందుకు ఏఐఐబి వాటర్ సప్లై ప్రాజెక్ట్ సువర్ణముఖి నది నుంచి పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేసేం దుకు గతంలో రూ 92.20 కోట్ల రూపా యలు మంజూరు అయ్యి ందని, అయితే నిధుల కొరత కారణంగా ఆ ఏజెన్సీ వారు పనులు నిలుపుదల చేయడం జరిగిందని వివ రిస్తూ ఏఐఐబి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి బొబ్బిలి పట్టణ మంచినీటి సమస్యను పరిష్క రించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బేబీనాయన అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ మంత్రి నారాయణ ఏఐఐబి నుంచి గానీ పట్టణాభివృద్ధి శాఖనుంచి గానీ నిధులు

ప్రభుత్వ మెనూ సక్రమంగా అందించాలి

మండల విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-వేపాడ : పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం మేనునూ నిర్వాహకులు సక్రమంగా వండి విద్యార్థులకు అందించాలని మండల విద్యాశాఖాధికారులు ఏన్.నాగభూషణం,వి.బాల భాస్కరరావు అన్నారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని మద్యహాన్న భోజన కార్మికులుతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటగది పరిశాలు,వంట పాత్రలు,వంట గది పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మెనూను మంచి రుచికరమైన ఆహారం విద్యార్థులకు అందించాలని, విద్యార్థుల ఎడల వివక్షత చూపరాదని,పాఠశాలలో కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేయాలని, రోజువారీ మెనూను అడిగి తెలుసుకోని తయారీ విధానం వారితో చెప్పించారు.ఈ కార్యక్రమములో సిఆర్పిలు, అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ముగిసిన బల్లంకి మరిడిమాంబ తీర్థ మహోత్సవం

హోరా హోరీగా సాగిన ఎడ్ల పరుగు పందెం

అలరించిన బుర్రకథ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బల్లంకి గ్రామ దేవత మరిడిమాంబ తీర్థ మహోత్సవం మంగళవారంతో ముగిసింది. 2వ రోజు సోమవారం నాలుగు గంటల నుండి ఏర్పాటు చేసిన ఉమా మహేశ్వరి బుర్రకథ బృందం వారి బుర్రకథ యువతను ఎంతగానో అలరించింది. అలాగే అదే రోజు రాత్రి తొమ్మిది గంటల నుండి ఏర్పాటు చేసిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే 3వ రోజు మంగళవారం ఏర్పాటు చేసిన ఎడ్ల పరుగు పోటీలు ఉత్రుతలూగించాయి . ఎడ్ల పరుగు పందెంలో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. మూడు రోజుల్లో తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏ విధమైన సంఘటనలు చోటు చేసుకోకుండా వల్లంపూడి ఎస్సై తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

వేపాడలో పరదేశమ్మ ముత్యాలమ్మతల్లి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడలో మంగళవారం గ్రామ దేవతలు పరదేశమ్మ ముత్యాలమ్మ తల్లుల తీర్థం మహోత్సవం ఘనంగా జరిగింది.అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని వేపాడ వల్లంపూడి గ్రామాల ప్రజల వందలాదిగా తరలి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవడంతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు డప్పు వాయిద్యాలు నడుమ బ్యాండ్ మేళాలతో ఆలయాలకు తరలివెళ్లి భారీ స్థాయిలో పూజలు నిర్వహించుకున్నారు. అలాగే తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం ఏర్పాటుచేసిన టైరు బండ్ల పోటీ ఆసక్తిగా సాగాయి.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను అందించారు.

త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవం వైభవంగా నిర్వహించిన సంగీత కళాశాల

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: మహారాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల లో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవం వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కేవిఎల్ శాస్త్రి శ్రీ త్యాగరాజ స్వామి వారికి పూజలు నిర్వహించారు.అనంతరం కళాశాల గాత్రం అధ్యాపకులు చాగంటి రాజ్యలక్ష్మి,దేవి సుజాత, హిమబిందు,కవి రాయని శారద ఎకె.మహాలక్ష్మిలతోపాటుస్థానికకళాకారులు, విద్యార్థులు త్యాగరాజ పంచరత్న రత్నం కీర్తనలు గానం చేసారు.వాయులీనంపై ఎం.నీలాద్రిరావు,పి.సురేష్,రామ్ చరణ్,వీణపై ప్రిన్సిపాల్ కేవిఎల్ ఎన్.శాస్త్రి, చుక్కా బాలసరస్వతి,మంగతాయారు, మ్రదంగం పై కళాశాల మ్రదంగం అధ్యాపకులు ఎన్.రాధాక్రుష్ణ, సీనియర్ కళాకారులు మండపాకరవి,వి.అప్పలస్వామి, నాదస్వరం గోపి,డోలు శ్రీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్యాయం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దేశ ఆర్థిక పరిస్థితి భాగోలేదనడం ద్వారా పేదలకు అన్యాయం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ దుర్గారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలనితల్లికి వందనం, మహిళలకు నెలకు 1500రూపాయిలు, వృత్తి దారులకు 50ఏళ్లకే పింఛన్లు, బ్యాంక్ లీకేజీ లేని రుణాలు, పేదలకు ఆర్థిక భరోసా కల్పించి ధనవంతులనులి చేస్తారన్న హామీలను నమ్మి పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని , యిప్పుడు ఈవిధంగా మాట్లాడి పేదలలో అసంతృప్తి కలిగించారని ,కచ్చితంగా హామీలను అమలు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

శంబర పోలమాంబను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో శ్రీ శంబర పోలమాంబ మొదటి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం సిరిమనోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు కుటుంబ సమేతంగా హాజరై శంబర పొలమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండలం ఎంపీపీ శంబంగి లక్ష్మీ వేణుగోపాల్ నాయుడు ఉన్నారు.

చిట్టీల మోసంకేసులో ముగ్గురికి జైలు శిక్ష, జరిమానా....

విశాలాంధ్ర-గుర్ల: చీటీలు కట్టించుకుని మోసం చేసిన కేసులో ముగ్గురుకి ఆరునెలల జైలుశిక్ష తో పాటు ఐదువందలరుపాయులు చొప్పున చీపురుపల్లి జె ఫ్ సి ఎమ్ కోర్ట్ విధించినట్లు గుర్ల ఎస్ ఐ పి నారాయణ రావు మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు,ఆయన అందించిన వివరాలు ప్రకారం 2018 లో గుర్ల గ్రామానికి చెందిన పతివాడ ప్రకాష్ రావు తో పాటు మరికొంత మంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరాడ గౌరీ,కోరాడ రమణ,కోరాడ అప్పయ్యమ్మ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు, అలాగే ఈనెల 27న జె ఎఫ్ సి ఎమ్ కోర్ట్ మేజిస్ట్రేట్ ఏ 1గా కోరాడ గౌరీ ని ఏ2 రమణ,ఏ3 అప్పయ్యమ్మ లకు ఆరు నెలల జైలు శిక్ష500 రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్ ఐ నారాయణ రావు తెలిపారు.

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటిన మిమ్స్ ఫిజియోథెరపీ విద్యార్థిని

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ఈనెల 19నుంచి 22వరకు చత్తీష్ఘడ్లో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిమ్స్ వైద్య కళాశాలకు చెందిన విద్యార్థిని ఆర్.వందన తన సత్తాను చాటింది. మిమ్స్ కళాశాలలో బ్యాచులర్ఆఫ్ ఫిజియోథెరఫీ ద్వితీ సంవత్సరం చదువుతున్న ఆమె ఈపోటీలలో ద్వితీయ స్థానం సాధించింది. ఈసందర్భంగా ఇంతటి విజయం సాధించిన వందనను మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ట్రస్టీడా. ప్రవీణ్వర్మ,డీన్ డా. లక్ష్మీకుమార్,మెడికల్ డైరక్టర్ డా. రఘురాం,అకడమిక్ డైరక్టర్ డా. వేణుగోపాలరావు,మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డా. రవికుమార్, వ్యాయామ అధ్యాపకులు డా. కళా వెంకటరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గణేష్లు అభినందించారు. విద్యార్థినితోపాటు వారి తల్లిదండ్రులు లక్ష్మీగాయిత్రి, శంకరరావులను, కోచ్ మహేష్ను అభినందించారు.

శ్రీరంగరాజపురంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం చేపట్టారు. అనంతరం మొక్కజొన్న లో పురుగు తెగులు యాజమాన్యంపై రైతులకు వివరించారు ఎన్ పి ఎస్ ఎస్ యాప్ వినియోగించి రైతులు దాతులోపాలు. పురుగు తెగుళ్ల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్ కుమార్ ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కోడి రామమూర్తి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: క్రీడా రంగంలో ఎంతోఖ్యాతిపొందిన విజయనగరం లో క్రీడా విలువలు, ప్రావీణ్యత గలవారు ఉండటంపట్ల స్థానిక శాసనసభ్యురాలు అతిథి విజయలక్ష్మి గజపతి అభినందనలు తెలిపారు.మంగళవారం కలియుగ భీముడు, ఆంధ్రా హెర్కులస్ కోడి రామమూర్తి నాయుడు ఆరాధనోత్సవాలు శ్రీ కోడి రామమూర్తి వ్యాయామం సమాజం విజయనగరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన అతిథి విజయలక్ష్మి గజపతి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వ్యాయామం సమాజం వ్యవస్థా పకులు, మాజీ కేంద్రమంత్రి కీ.శే. ఎస్ పిబి కె.సత్యనారాయణదొరను సంస్మరిం చుకున్నారు. సమాజం నిర్వాహకులు పెద్ది లక్ష్మీనారాయణ అధ్యక్షుడుగా జరిగిన కార్యక్రమంలో భాగంగా బెంగుళూరు కు చెందిన బి.ప్రవీణ్. బిఇ(31ఏళ్ళు) అతివేగవంతమైన కారును ఆపి అతిథి విజయలక్ష్మిచే ప్రశంసలు అందుకున్నారు. అలాగే150కి.మీ వేగవంతమైన రెండు వ్యతిరేక దిశలో పయనించే బైకులు అదుపు చేసి ఆపిన ధనరాజ్ ల ప్రతిభనుకొనియాడారు.అనంతరం జరిగిన సభలో యిరువురు క్రీడా,వ్యాయామకారులను, నేషనల్ బాక్సర్ సంతోష్ , ఏషియన్ సబ్ జూనియర్ గోల్డ్ మెడలిస్ట్ ఉషా, కామన్ వెల్త్ చాంపియన్ సంతోషి లను ఉచిత రీతిని శాలువాతో సన్మానించారు. కలియుగభీముడు కోడి రామమూర్తి ఆరోజు లలో కారును ఆపి ఖ్యాతి పొందారని అదే స్ఫూర్తితో నేడు ఇక్కడ ప్రదర్శనలు ఇచ్చారని అన్నారు .ఆదర్శంగా తీసుకుని ఇక్కడ వ్యాయామ కారులు పెద్ది లక్ష్మీనారాయణ ఎందరో శిష్యులను తీర్చిదిద్దడం పట్ల అభినందనలు తెలిపారు. ఎందరో గురువులను తయారు చేసేలా శిక్షణ ఇవ్వాలని అభిలషించారు.ఇక్కడ గలస్పోర్ట్స్ స్కూల్ లో విలువైన శిక్షణ పొందిన వారు ఉన్నారని, క్రీడా యునివర్సిటీ ఏర్పాటు కు ప్రభుత్వం ను కోరుతామనిఅన్నారు. జిల్లా లోని మొదటి వ్యాయామం క్రీడాకారిణి సంతోషి తోపాటు పలువురిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమం లో సమాజ సేవకుడు వల్లంట్లరామారావు కోడి రామమూర్తి చేసినసేవలుప్రస్తుతించారు.మాజీ కౌన్సిలర్ పెనుమజ్జి విజయ లక్ష్మి, ఎన్ సి సి విద్యార్థులు, పలువురు క్రీడా కరులు, వ్యాయామ సమాజం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నగరంలో కోడి రామ్మూర్తి చిత్రపటంతో కోట వరకు ర్యాలీ నిర్వహించారు. పలువురు చిన్నారులు కత్తి స్వాము, పలు సహస విద్యలు ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారక తిరుమలరావు

- మాదక ద్రవ్యాల నియంత్రణకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేపట్టిన "సంకల్పం" స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్ర డిజిపి మరియు ఆర్టీసి ఎండి సీ హెచ్ . ద్వారక తిరుమలరావు, జిల్లా పోలీసు కార్యాలయాన్నిమంగళవారం సందర్శించారు. ఆయనకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్, కమాండెంట్ మాలిక గార్గ్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డిలు పూల మొక్కలను అందజేసి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం,పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో సమావేశమై,శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారక తిరుమలరావు మాట్లాడుతూ - నేరాలు నమోదైన తరువాత వాటిని ఛేదించుట కంటే నేరాలు జరగకుండా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర డిజిపి ఆదేశించారు.రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టి, గంజాయి అక్రమ రవాణను అరికట్టామని, ఆయా కేసుల్లో కీలకంగా ఉన్న నిందితులను అరెస్టు చేసి, గంజాయిపై ఉక్కుపాదం మోపామన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబరు మోసాలు, రహదారి భద్రత,మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కల్పించేందుకు యువతను, ప్రజలను చైతన్య పర్చేందుకు ప్రత్యేకంగా 'సంకల్ప రథం'తో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి, జిల్లా పోలీసు శాఖకు, రాష్ట్రానికి మరింత మంచి పేరును తీసుకొని రావాలన్నారు. నేరాల నియంత్రణలో సాంకేతికతను వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నామని, అవి నేడు సత్ఫలితాలి స్తున్నాయన్నారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరును రాష్ట్ర డిజిపి ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన సేవలను పారదర్శకంగా అందించాలన్నారు. విజిబుల్ పోలీసింగుకు ప్రాధాన్యతనివ్వాలని, నేరాలను నియంత్రిస్తూ, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ పోలీసు అధికారి పని చేయాలని రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలను, వివిధ నేరాలను ఛేదించుటలో పోలీసులు చేసిన కృషిని పవర్ పాయింట్ ప్రజెంటేషను ద్వారా రాష్ట్ర డిజిపికి వివరించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలను, మాదక ద్రవ్యాల నియంత్రణకు 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా, క్షేత్ర స్థాయిలో మాదక ద్రవ్యాలు, సైబరు మోసాలు, రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా షార్టు ఫిల్ము రూపొందించి, వాటిని 'సంకల్ప రథం'తో క్షేత్ర స్థాయిలో ప్రదర్శించి, ప్రజలను చైతన్యపరుస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలపై జరిగిన దాడులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి, ఆయా కేసుల్లో నిందితులు శిక్షింపబడే విధంగా చర్యలు చేపడుతున్నట్లు, ఇప్పటికే పలు కేసుల్లో నిందితులు శిక్షింపబడినట్లుగా తెలిపారు. 5మాసాల పసికందుపై అఘాయిత్యానికి పాల్పడిన కేసులో నిందితుడు కేవలం 6మాసాల వ్యవధిలోనే ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టడంతో నిందితుడికి 25సం.లు జైలుశిక్ష, జరిమానా కూడా న్యాయస్థానం విధించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం, రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావుని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, కమాండెంట్ మాలిక గార్గ్ లు సాలువలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసారు.ఈ సమీక్షా సమావేశంలో విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, డిఎస్పీలు పి.శ్రీనివాసరావు, డి. భవ్య రెడ్డి, ఎస్.రాఘవులు, యూనివర్స్, రాంబాబు, పలువురు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.